క్లుప్తంగా

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని వినతి

భువనగిరిటౌన్ : అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఏఓ నాగేశ్వరచారికి వినతిపత్రం అందజేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు, పడిగెల ప్రదీప్, యాదగిరి, సురేష్, నర్సింహ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వస్త్రాలను వివిధ డిజైన్లలో రూపొందించాలి

భువనగిరి : సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వస్త్రాలను వివిధ డిజైన్లలో రూపొందించి మార్కెట్‌లో వ్యాపారాన్ని పెంచుకోవాలని చేనేత సహకార సంఘం అధ్యక్షుడు గర్దాసు బాలయ్య అన్నారు. పట్టణంలోని చేనేత సహకార సంఘంలో శుక్రవారం నిర్వహించిన భువనగిరి చేనేత పారిశ్రామిక సహకార సంఘం 70వ వార్షిక, 63వ సాధారణ మహాసభలో పాల్గొని మాట్లాడారు. సంఘానికి సంబంధించిన వార్షిక నివేదికపై చర్చి చేనేత కార్మికులు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల గురించి అవగాహన కల్పించారు. సమావేశంలో సంఘం మాజీ అధ్యక్షులు గర్దాసు సుదర్శన్, కార్యదర్శి కరుణాకర్, డైరెక్టర్లు అందె కృష్ణ, ఎలే నర్సింహ, శ్రీనివాసు, బాలయ్య, భద్రమ్మ పాల్గొన్నారు.

చేనేత సంఘం మహాసభ

చౌటుప్పల్ : చౌటుప్పల్ చేనేత సహకార సంఘం 47వ వార్షిక, 59వ సాధారణ మహాసభను శుక్రవారం సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ కందగట్ల భిక్షపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం జెండాను మాజీ ఎంపీపీ చిక్క నర్సింహ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం నర్సింహ, గుర్రం రవీందర్, బడుగు అంజయ్య, గోశిక అంజయ్య, శ్రీరాములు, గోశిక ధనుంజయ, ప్రభాకర్, వాసుదేవ్, రాములు ఉన్నారు.

మంత్రిని కలిసిన రెడ్‌క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులు

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని శుక్రవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ నూతన పాలక వర్గ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లను సన్మానించారు. జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భవనం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, డైరెక్టర్లు డి.అంజయ్య, జంపాల అంజయ్య, బొక్క రాంబాయమ్మ, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎండీ.ఖలీల్, గుణగంటి భిక్షపతి, పెసరు శంకర్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఫికల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు శంకుస్థాపన

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని డంపింగ్ యార్డులో రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న ఫికల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, పబ్లిక్ హెల్త్ ఈఈ జి.సత్యనారాయణ, డీఈ మనోహర్, కౌన్సిలర్లు విజయ, సుజాత, కుమారస్వామి, వనం స్వామి, పురుగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు బాలగంగాధర్‌రెడ్డి, బ్రహ్మచారి, నర్సింహారావు, వెంకటనారాయణ, గోపయ్య, నాగమణి, కవిత, ధనమ్మ, అచ్చయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

రామన్నపేట : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సిరిపురం సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్ అన్నారు. శుక్రవారం సిరిపురం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుసభ్యుడు కూనూరు ముత్తయ్య విద్యార్థులకు పరీక్షప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరాజు, ఉపేంద్రమ్మరవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవన్‌కుమార్‌రెడ్డి, జగన్మోహన్, రాపోలు నర్సింహ, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధనాచారి, గణేష్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో మూటకొండూరు బాలనాగయ్య శర్మ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కార్తీక్ శర్మ ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని శుక్ర వారం సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, మాజీ సర్పంచ్‌లు యాస లక్ష్మారెడ్డి, పూర్ణచందర్‌రాజు, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి తదితరులు పాల్గొన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

చౌటుప్పల్ : దివీస్ సేవలు అభినందనీయమని సర్పంచ్ కాయితి రమేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని పెద్దకొండూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన ప్రహరీ నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బద్దం కొండల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఎస్ఎంసీ చైర్మన్ సంజీవ దశరథ, దివీస్ ప్రతినిదులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ ఉన్నారు.

కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి : కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని ఫంక్షన్ హాల్‌లో మండలంలోని అనాజీపురం, నాగిరెడ్డిపల్లి, నందనం, బొల్లేపల్లి, సూరేపల్లి,ఆకుతోటబావి తండా, పచ్చర్లబోడుతండా,ఎర్రంబల్లి, నమాత్‌పల్లి,తుక్కాపురం, సిరివేణికుంట గ్రామాలకు చెందిన కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలను నాయకులు కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాధాన్ని బలోపేతం చేస్తుందన్నారు. తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అబివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ అమలు కావడం లేదన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు డోలు, డప్పుల వాయిద్యాలతో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, కేశవ పట్నం రమేష్, సర్పంచ్‌లు జక్కా కవిత, కడమంచి ప్రభాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే పేదలకు మేలు

రామన్నపేట : కాంగ్రెస్ పాలనలోనే పేదలకు మేలు జరుగుతుందని టీపీసీసీ ప్రధానకార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. రు. శుక్రవారం రామన్నపేట మండలకేంద్రంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశసంపదను అదానీ, అంబానీలకు దోచి పెడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దిన్, బోయపల్లి మల్లేశం, సింగనబోయిన జంగయ్య, గురుకు శివ, మహ్మద్ ఎజాజ్, సంగిశెట్టి బాబు, మహేశ్వరం అశోక్, నోముల లింగస్వామి, నకిరేకంటి భిక్షం, ఎల్లయ్య, మహ్మద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొండేటి మల్లయ్య

రూ.35.66కోట్లతో మున్సిపల్ బడ్జెట్

- ఆమోదించినట్లు ప్రకటించిన అధికారులు
- సమావేశాన్ని బహిష్కరించిన వైస్‌చైర్మన్, ఏడుగురు బీజేపీ కౌన్సిలర్లు

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ బడ్జెట్‌ను రూ.35.66కోట్లతో ఆమోదించారు. చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ బడ్జెట్ సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే ప్రజాసమస్యలను సభ్యులు ప్రస్తావించారు. గత సమావేశాల్లో చేసిన తీర్మానాలు ఎటువెళ్లాయని ప్రశ్నించారు. వార్డులవారీగా నిధుల కేటాయింపుల గూర్చి ఇటీవల చైర్మన్ ప్రకటించిన ప్రకారంగా క్షేత్రస్థాయిలో చూపించాలని వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం డిమాండ్ చేశారు. మూడేళ్లుగా చేసిన తీర్మానాలు ఇప్పటికీ టెండర్లకు ఎందుకు నోచుకోవడంలేదని ప్రశ్నించారు. ప్రజలకు కాకుండా అధికారులు, చైర్మన్ స్వలాభం కోసం మాత్రమే సమావేశాలు నిర్వహిస్తున్నారని బీజేపీ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సమావేశాన్ని తాము బహిష్కరిస్తున్నామని ప్రకటించి ఏడుగురు సభ్యులు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల, కామిశెట్టి శైలజ, సందగళ్ల విజయ, ఉబ్బు వరమ్మ, అంతటి విజయలక్ష్మిలు బయటకు వెళ్లారు. సమావేశాల్లో జరిగిన తమ సంతకాలకు విలువ లేదని, ఎందుకు టెండర్ కావడంలేదని, నిధులు ఖర్చు చేస్తున్నట్లు కాగితాలపై చూపుతున్నారే తప్పిస్తే వాస్తవంగా ఎక్కడా అభివృద్ధి లేని బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆలె నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా మొత్తం 20మందికిగాను నలుగురు గైర్హాజరయ్యారు. మిగిలిన వారిలో వైస్ చైర్మన్‌తోపాటు ఏడుగురు బీజేపీ, బీఆర్ఎస్ సభ్యురాలు బొడిగె అరుణ వాకౌట్ చేశారు. సమావేశంలో చైర్మన్‌తో కలిపి కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేష్, సుల్తాన్ రాజు, బాబాషరీఫ్, ఆలె నాగరాజు మిగిలారు. వారిలో బీఆర్ఎస్ పార్టీకే చెందిన మిగిలిన కౌన్సిలర్ ఆలె నాగరాజు సంతకం చేశాక తర్వాత దాన్ని చెరిపేసి బయటకు వెళ్లిపోయాడు. హాజరు కోసం అని చెప్పి సంతకం చేయించుకొని తర్వాత మాత్రం ఆ సంతకం బడ్జెట్ ఆమోదం కోసమే అనడంతో చెరిపేశానని తెలిపారు. అనంతరం ఆరుగురే మిగిలినప్పటికీ 35.66కోట్ల రూపాయలతో బడ్జెట్ ఆమోదించినట్లుగా అధికారులు ప త్రికా ప్రకటన ద్వారా ప్రకటించారు. ఈ అంశంపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమావేశంలో కమీషనర్ భాస్కర్‌రెడ్డి, డీఈ విశ్వేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు జలబిందెలు, మంగళ హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవన్‌కుమార్ ఆలయచైర్మెన్ రాపోలు స్వామి, ధర్మకర్తలు కంకల హరీష్, సిలువేరు తిరుమలేష్, ఏలె కుమారస్వామి, అప్పం సత్యనారాయణ, పున్న వేణు, దంతూరి యాదగిరి, అంజయ్య, శ్రీనివాస్, జెల్ల లక్ష్మీనారాయణ, గుంటోజు వెంకటేశం, పెండెం నరేందర్, గాదె శంకరయ్య, శివరాత్రి లింగయ్య, ఆవనగంటి నర్సింహ, పుష్పలత, సునీత పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని భట్టుగూడెం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రథోత్సవంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బొక్క జైపాల్‌రెడ్డి, సర్పంచ్ మాధవిపురుషోత్తమరెడ్డి, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, ఆలయ చైర్మన్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : రథోత్సవంలో పాల్గొన్న గూడూరు నారాయణ రెడ్డి, భక్తులు

వైభవంగా తెప్పోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం ముగిశాయి. ఇందులో భాగంగా తెప్పోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, కామిశెట్టి శైలజభాస్కర్, విజయసతీష్, దండ హిమబిందుఅరుణ్‌కుమార్, గ్రంథాలయ చైర్మన్ మల్లేష్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఎంఎస్‌గౌడ్, గంగరాములు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఆత్మకూరు(ఎం): చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ జిల్లా అధికారి కృష్ణవేణి అన్నారు. శుక్రవారం మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోతి, హెల్త్ సూపర్ వైజర్ సాంబులమ్మ పాల్గొన్నారు.

వలిగొండ : చిరుధాన్యాలతో కూడిన ఆహారమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చిరుధాన్యాల వినియోగంపై అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి, తహసీల్దార్ గణేష్ నాయక్, డాక్టర్ జ్యోతి, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, సీడీపీఓ శైలజ, సూపర్ వైజర్లు ధనమ్మ, వాణిశ్రీ పాల్గొన్నారు.

చిరుధాన్యాలలో అధిక పోషకాలు

రాజాపేట : చిరుధాన్యాలలో అధికపోషకాలు ఉంటాయని సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆండాలు, రమణ అన్నారు. శుక్రవారం మండలంలోని రఘునాథపురం, రేణికుంట గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బుడిగె రేణుక, బొడ్డుల మౌనిక, ఆర్ఐ ప్రభుదాసు, పోచయ్య, బల్ల మురళి, దేవిక, జ్యోతి, రజిత, జీవనజ్యోతి, మహాలక్ష్మి పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : మాట్లాడుతున్న ఐసీడీఎస్ జిల్లా అధికారి కృష్ణవేణి

చిరుధాన్యాలపై అవగాహన

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కడపగండితండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, సుజాత, లలిత, సుగణ తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలి

వలిగొండ : పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ గణేష్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కేర్చిపల్లిలో గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాలులో పౌరహక్కులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మనోహర్, పంచాయతీ కార్యదర్శి పద్మ, అంగన్‌వాడీ టీచర్ కందాడి వసంత, సబిత, పరుశరాములు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

'దళితబంధు'తో జీవనోపాధి పొందాలి

ఆత్మకూరు(ఎం) : దళితబంధు పథకంతో జీవనోపాధి పొందాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ కుమార్ అన్నారు. ఆత్మకూరు(ఎం) మండలంలోని మొరిపిరాలలో అందచేసిన దళితబంధు యూనిట్లను శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ బండారు యాదగిరి, పంచాయతి కార్యదర్శి అంబోజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

భువనగిరిటౌన్ : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నల్ల చంద్రస్వామి, శంకర్, సందేల శ్రీనివాస్, రామకృష్ణ, దేవేందర్, ధానయ్య, నల్ల స్వామి, లింగస్వామి, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

'మత రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుదాం'

భువనగిరిటౌన్ : మత రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. శుక్రవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆపార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 14నుంచి ఇంటింటి సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక, సోమన సబిత, అభిలాష్, గుండ్ల లక్ష్మయ్య, పుట్ట రమేష్, మల్లేశం, రాఘవులు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేత

భువనగిరి : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి శుక్రవారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుత శారదఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు యాకూబ్ చారి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పలు పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులకు అన్నెపర్తి జ్ఞానసుందర్ ఆర్థిక సహకారంతో సమకూర్చిన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు శుక్రవారం ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న గౌడ్, నిమ్మల శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఎండీ సమీర్, కిరణ్, ఎండీ.బాబర్, రమేష్, కొప్పుల రవీందర్‌రెడ్డి, రఘు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల జెడ్పీ హై స్కూల్ విద్యార్థులకు భువనగిరి మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ శుక్రవారం ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీనివాసస చారి, శ్రీశైలం, సందెగళ్ల పెద్దులు, ఎస్ఎంసీ చైర్మన్ జాగిర్లపురం మల్లేష్, సత్యనారాయణ, హరిబాబు, ఆంజనేయులు, అనిల్, సాయి కుమార్, రాజు, సురేష్, ఈశ్వర్ ,కార్తీక్, రాములు కర్ణాకర్ పాల్గొన్నారు.



మోత్కూరు : విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాజాపేట : మండలంలోని చల్లూరు ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం ప్రజాసేవ సమితి ఆధ్వర్యంలో పరీక్ష స్టేషనరి సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంచ వీరారెడ్డి, ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్, పోతరాజు శేఖర్, మాటూరి బాలరాజు, శ్రీకాంత్, బీమగాని మధు, రాజయ్య, యాదగిరి, కొమ్ము స్వామి, బాలరాజు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌ను లాభాల బాటలో నడిపించేందుకు కృషి

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి పీఏసీఎస్‌ను లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేస్తున్నానని పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పోచంపల్లి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణ, విత్తనాలు, ఎరువుల అమ్మకాల ద్వారా రూ.65కోట్ల మేర టర్నోవర్ సాధించామని పేర్కొన్నారు. అలాగే రైతులకు రూ.4.50 కోట్ల రుణాలు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి, జిల్లా డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, నల్ల కిష్టమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, రాజమల్లేశ్, సత్తయ్య, కూసుకుంట్ల అలివేలుమంగ, ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, సహదేవ్, సీఈఓ సద్దిపల్లి బాల్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో శుక్రవారం మహాజన సభ ను పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు ఎగ్గిడి బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నార. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బార్ అసోసియేషన్ ఎన్నికలు



భువనగిరి : నూతన అధ్యక్షుడు అంజయ్యను సన్మానిస్తున్న న్యాయవాదులు



రామన్నపేట : నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న న్యాయవాదులు

భువనగిరి : భువనగిరి బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా ముగిసాయి. అసోసియేషన్‌లో మొత్తం 118 ఓట్లు ఉండగా ఇందులో 114 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అసోసియేషన అధ్యక్ష పదవికి నాలుగురు అభ్యర్థులు పోటీ పడగా సీనియర న్యాయవాది నాగారం అంజయ్య గెలుపొందారు. ఆయనకు 53 ఓట్లు రాగా హరినాథ్‌కు 48, విద్యసాగర్‌కు 12, పడాల శ్రీనివాస్‌కు 1 ఓటు చొప్పున పోల్ అయ్యాయి. ఉపాధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థులు పోటీలో నిలవగా కుక్కదువ్వు సోమయ్య సమీప అభ్యర్థి కలకుంట్ల విజయపై 9 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సోమయ్యకు 61 ఓట్లు రాగా కలకుంట్ల విజయకు 52 ఓట్లు వచ్చాయి. అనంతరం గెలుపొందిన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు అసోసియేషన్ సభ్యులు సన్మానం చేశారు. కాగా ఇప్పటికే అసోసియేషన్ కార్యదర్శి, జాయింట్ కార్యదర్శి, స్పోర్ట్స్ , లైబ్రరీ కార్యదర్శి పదవులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రమేష్ తెలిపారు. అనంతరం కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ బార్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా వాకిటి నర్సింహ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా తాడూరి పరమేష్, ప్రధానకార్యదర్శిగా పాల పరమేష్, జాయింట్ సెక్రటరీగా జె.రమేష్, లైబ్రరీ సెక్రటరీగా జక్కర్తి శేఖర్, ట్రెజరర్‌గా పడమటి మహిపాల్‌రెడ్డి, క్రీడల సెక్రటరీగా బొమ్మ శశిధర్, మహిళా ప్రతినిధిగా అల్లి స్వాతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఆకిటి రంగారెడ్డి, నర్రి స్వామి, ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి, అడహక్ కమిటీ సభ్యులుగా ఈసం శంకరయ్య, పిట్టల భిక్షమయ్య, మంచాల శంకర్ వ్యవహరించారు.

ఆలేరురూరల్ : ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రావుల రవీందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రమాన స్వీకారోత్సవం నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దుప్పు వీరస్వామి, జనరల్ సెక్రటరీ బోయిని హన్మంతు, కోశాధికారి సంతోష్, ఎండీ చంద్ పాష పాల్గొన్నారు.



చౌటుప్పల్ : సంబురాలు జరుపుకుంటున్న నూతన కమిటీ సభ్యులు

ఏకగ్రీవంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు

రామన్నపేట : రామన్నపేట బార్ అసోసియేషన్ ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది బాసరాజు అశోక్‌కుమార్ వ్యవహరించారు. అధ్యక్షుడిగా పంతంగి శోభన్‌బాబు, ఉపాధ్యక్షుడిగా ఏళ్ల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి మొగులయ్య, సహాయ కార్యదర్శిగా బి.దినేష్‌కుమార్, కోశాధికారిగా నోముల స్వామి, లైబ్రేరియన్, గేమ్స్ కార్యదర్శిగా సంగిశెట్టి బాలరాజు, కార్యవర్గ సభ్యులుగా యాదాసు యాదయ్య, గుంటోజు కనకాచారి, దంతూరి సత్తయ్య ఎన్నికయ్యారు. నూతన కమిటీని సీనియర్ న్యాయవాదులు యాదగిరి, స్వామి, వై.కృష్టారెడ్డి, యాదగిరి, నరేందర్‌రావు, ప్రభాకర్, హన్మంత్‌గౌడ్, మజీద్, జగతయ్య, లింగయ్య, రామదాసు, వెంకట్‌రెడ్డి, బాలరాజు అభినందించారు.


రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేయడం తగదు

భువనగిరిటౌన్ : రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం తగదని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీన్ అన్నారు. శుక్రవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చందు, నిఖిల్, రమేష్, రవీందర్, ఉపేందర్ ఉన్నారు.

ఆర్ఐపై చర్య తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి

గుండాల : రెవెన్యూ కార్యాలయంలో పని చేస్తున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ జి.జ్యోతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు అంజయ్య, ఖలీల్, బాలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ దంపతుల చేరిక



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న లక్ష్మీనర్సింహారెడ్డి దంపతులు

మోత్కూరు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, కౌన్సిలర్ గుర్రం కవిత దంపతులు తమ అనుచరులతో కాంగ్రెస్ నుంచి మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మున్సిపల్, మండల పరిషత్ వైస్ చైర్మన్లు బి.వెంకటయ్య, బుషిపాక లక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ కె.అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్, మండల శాఖ అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. గుండాల, ఆత్మకూరు (ఎం), అడ్డగూడూరు మండలాలకు కేంద్రంగా ఉన్న మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

హామీలు అమలు చేయాలి

మోత్కూరు, తిరుమలగిరి మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయిస్తానని ఎన్నికల ముందు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్రెపాటి యుగేంధర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

మోత్కూరు ఎస్ఐగా శ్రీకాంత్‌రెడ్డి

మోత్కూరు : మోత్కూరు ఎస్ఐగా శ్రీకాంత్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ వంగాల జానకిరాం రెడ్డి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు.

ఉచిత పశు వైద్యశిబిరం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, పశువైద్యాధికారి శ్రావణ్‌కుమార్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కడపగండితండాలో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో మజాగాన్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ వారి సహకారంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను శుక్రవారం స్వామి ప్రణవశుదాన జ్ఞాన తపస్వీ ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ బైరిశెట్టి మల్లికార్జున్‌రావు, మేనేజర్ సీహెచ్ హనుమంత్‌రావు, భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు ఎం. సచిన్‌పిమానే, కేఎస్‌వీఆర్ ప్రసాద్, నరేంద్ర కృష్ణ, నాగరాజు, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

గుండాల : ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం (పీఏసీఎస్) సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఆ సంఘం చైర్మన్ లింగాల భిక్షం శుక్రవారం తెలిపారు. చైర్మన్ అధ్యక్షతన చేపట్టాల్సిన సర్వసభ్య సమావేశానికి 13 మంది డైరెక్టర్లకు గాను ముగ్గురు మాత్రమే డైరెక్టర్లు హాజరు కావడంతో సమావేశాన్ని వాయిదా వేశామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సువర్ణ, పొన్నగాని అంజయ్య, సీఈవో నాగయ్య తదితరులున్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

వలిగొండ : మండలంలోని గోపారాజుపెల్లి గ్రామాభివృద్ధిపై గ్రామానికి చెందిన కొంతమంది చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తి రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో గ్రామంలో పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీలు నిర్మించుకున్నామన్నారు. కొంత మంది కావాలనే అసత్యప్రచారాలు చేస్తున్నారన్నారు. సమావేశంలో ఏనుగుల ఐలయ్య, చిల్లర స్వామి, మర్రి వెంకటమ్మ, వల్లపు శేఖర్, నల్ల లావణ్య, వీర స్వామి, సంగిశెట్టి చెంద్రయ్య, కవిత వెంకటేష్, వనం జనార్దన్, లక్ష్మి పాల్గొన్నారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయం

భూదాన్‌పోచంపల్లి : అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని చేనేత డైహౌజ్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగుశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు మధు, భానుమతి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సీత వెంకటేశం, మల్లేశ్, కిరణ్, వేముల సుమన్, వంగూరి పెంటయ్య, క్యాంపు మెడికల్ ఆఫీసర్ ఉమారాణి, కోఆర్డినేటర్ లక్ష్మణ్‌బాబు, నవీన్‌కుమార్, లత, జానకి, ఆశాలు, ఆర్పీలు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని గూడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం బాల్‌రెడ్డి, ఎంపీటీసీ స్వప్నరాజశేఖర్, పీహెచ్‌సీ వైద్యాధికారి ఇందిర పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, సర్పంచ్ కాల్య యామిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, మండల వైద్యాధికారి అశ్వినికుమార్, క్యాంప్ వైద్యాధికారి డాక్టర్ చాందస్వి, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఉపసర్పంచ్ ముక్కాముల నరేందర్ సూపర్ వైజర్ వాణిశ్రీ, హెచ్ఈఓ గోపాల్ పాల్గొన్నారు.